క్లుప్తంగా

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

టేక్మాల్(మెదక్): బీఆర్ఎస్ టేక్మాల్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప, సంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు గుమ్మడి సతీశ్ నూతన సంవత్సర కేలండర్‌ను రూపొందించారు. ఈ కేలండర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మఠం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కేలండర్ ఆవిష్కరణ

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం చేనేత సహకార సంఘం వద్ద పద్మశాలి సంఘం కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు, మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణ, పోల శ్రీనివాస్, రమేశ్, శివశంకర్, శివకుమార్, కిరణ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి



రాస్తారోకో చేస్తున్న బీజేపీ బీజేవైఎం నాయకులు, విద్యార్థులు

నర్సాపూర్: రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వెంటనే స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లిగోపి డిమాండ్ చేశారు. బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శుక్రవారం చౌరస్తాలో చేపట్టిన రాస్తారోకో, ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థికపరమైన ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే విద్యావకాశాలు మెరుగు పడుతుందని, ఉద్యోగాలు వస్తాయని ఆశించి విద్యార్థులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ ధర్నాలో బీజేపీ, బీజేవైఎం నాయకులు సురేష్, రమేష్‌గౌడ్, బాల్‌రెడ్డి, నర్సింహానాయక్, నారాయణరెడ్డి, బాదె బాలకృష్ణ, ఆంజనేయులుగౌడ్, నల్లరవిగౌడ్, లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి కృషి



ఎల్ఈడీ లైట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): నూతనంగా ఏర్పడిన గిరిజన పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని జెడ్పీటీసీ సభ్యుడు మహేశ్ గుప్తా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోజ్యా పంచాయతీకి 50 వేల విలువ చేసే తన సొంత నిధులతో ఎల్ఈడీ లైట్లు, క్రీడా సామగ్రి అందజేశారు. ఇదే తండాకు చెందిన సర్వన్ గుడిసె తగలబడిపోవడంతో 5 వేల ఆర్థిసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు తండాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధ్యానం ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్ రెడ్డి, అశోక్, రాజునాయక్, ఎంపీటీసీ లక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు పోచగౌడ్, నవీన్, గౌరిశంకర్, కొండల్, దావుద్ పాల్గొన్నారు.

చాముండేశ్వరీ ఆలయం ముస్తాబు



ముస్తాబైన చాముండేశ్వరీ ఆలయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మాఘ అమావాస్యకు చాముండేశ్వరీ ఆలయం ముస్తాబైంది. చాముండేశ్వరీ ఆలయ సమితి, శాక్తమండల్ సభ్యులు మాట్లాడుతూ ఏటా మాఘ స్నానాలకు 20 వేలకు పైనే భక్తులు వస్తారన్నారు. శనివారం స్నానాలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేశామన్నారు. చిట్కుల్ శివారులో వెలసిన అమ్మవారి దర్శనానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ముందుగానే అమ్మవారి ఆలయంలో క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్: మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్‌ను కోరారు. శుక్రవారం ఆయన కమిషనర్‌ను కలిసి మున్సిపాలిటీలో పనిచేసే కార్మికుల సమస్యలపై, వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న వసతులు, అలవెన్సులపై చర్చించారు.

భక్తులకు ఇబ్బంది ఉండొద్దు

ఏడుపాయల జాతరకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్
- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం



జాతరపై సమావేశంలో మాట్లాడుతున్న ప్రతిమాసింగ్, పక్కన రమేశ్

మెదక్‌జోన్ : మహాశివరాత్రికి ఏడుపాయల వద్ద నిర్వహించే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. ఏడుపాయల జాతర సన్నాహక ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేశ్, డీఎస్పీ సైదులుతో కలిసి సమీక్షిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుంచి మూడు రోజులపాటు జరిగే జాతరకు జిల్లా నలుమూలల నుంచే గాక పొరుగు జిల్లాల నుంచి 8 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశముందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లపై ఆర్‌డీఓ, డీఎస్పీ సంబంధిత అధికారులు ప్రాథమికంగా ఏడుపాయలను సందర్శించి కార్యాచరణ రూపొందించి ఈ నెల 24 లోగా నివేదిక అందజేయాలన్నారు. జాతరకు నాలుగు రోజుల ముందు సింగూరు నుంచి ఘనపూర్ ఆయకట్టు కు 0.45 టీఎంసీల నీటిని విడుదల చేయాలని, వంద మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని నీటిపారుదల, మత్స్య శాఖాధికారులకు సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రమ్ములు ఏర్పాటు చేసి రోజువారీ చెత్తను తొలగిస్తూ ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలించాలని, ఆయా ప్రాంతాలను క్లోరినేషన్ చేయాలని పంచాయతీ అధికారికి సూచించారు. జిల్లా వైద్యాధికారులు కూడా 5 ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తూ మందులతోపాటు అత్యవసరంగా రెండు 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చేందుకు వీలుగా ఆర్టీసీ బస్సులు నడపాలని, బస్ స్టాండ్ నుంచి దేవస్థానం వరకు ఉచిత బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన ఫీడర్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు జరుగకుండా చూడాలని ఆబ్కారీ శాఖాధికారికి, వ్యాపారులు ఇష్టం వచ్చిన ధరలకు వస్తువులు విక్రయించకుండా, తూకాలలో మోసం చేయకుండా పరిశీలించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు, చెట్లు నరకకుండా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. ఆలయాన్ని అలంకరించాలని ఆలయ ఈఓ కు సూచించారు. త్వరలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమాలకు తుది రూపు ఇస్తామని ప్రతిమాసింగ్ అన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ శైలేష్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ సాయిరాం, నీటిపారుదల అధికారి శ్రీనివాస్ రావు, డీపీఓ సాయిబాబా, ట్రాన్స్‌కో ఎస్ఈ జానకీరామ్, దేవాదాయ సహాయ కమిషనర్ సుధాకర్, కార్య నిర్వహణాధికారి సార శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు రజాక్, విజయ శేఖర్ రెడ్డి, సుధాకర్, రవి చందర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందిస్తున్న సర్పంచ్, నాయకులు



నిజాంపేట(మెదక్): చెక్కు అందజేస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ పథకం వరంలా మారిందని సర్పంచ్ పరుశరాంరెడ్డి అన్నారు. శుక్రవారం చిలప్‌చెడ్ మండలం అజ్జమర్రి గ్రామానికి చెందిన కుని శేఖమ్మకు సంబంధించిన రూ.14 వేల చెక్కును ఆమె కుమారుడు కుని కిష్టయ్యకు సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ విశ్వంభర, అజ్జమర్రి ఎంపీటీసీ మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన రంగా రామవ్వకు సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. ప్రభుత్వం రూ.50 వేలు చెక్కు రూపంలో మంజూరు చేయగా ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ వై.వెంకటేశం, బీజ్జ సంపత్, మావురం రాజు, చల్మెటి నాగరాజు, అబ్దుల్ అజీజ్, సంగు స్వామి, లక్ష్మి నర్సింహులు, రంజిత్‌గౌడ్, రాజగోపాల్, రాములు గౌడ్, మల్లేశం, అబ్దుల్ పాషా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మగ్గం వర్క్ శిక్షణ కేంద్రం



మగ్గం వర్క్ మెటీరియల్‌ను అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

చేగుంట(తూప్రాన్): నాబార్డు సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రం చేగుంట ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మగ్గంవర్క్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధిని పొందాలని, బ్యాంకు రుణాలు సైతం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఏపీఎం లక్ష్మినర్సమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆనంద మేరీ, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఐకేపీ సిబ్బంది సీసీలు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజిరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు–మనబడి పనులను వేగవంతం చేయాలని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట, అల్లాదుర్గం , రేగోడ్ మండలాలకు చెందిన సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు, ఎస్ఎంసీ చైర్మన్లు, హెచ్ఎంలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా మండలాల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు మందకొడిగా కొనసాగుతున్నాయని, వాటిని ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వద్దన్నారు. పనులు పూర్తిచేసిన వాటికి వెంటనే బిల్లులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ బుచ్యానాయక్, మండల నోడల్ అధికారులు, ఎంఐఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు చేగుంటకు కేంద్ర మంత్రి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): కేంద్ర జలవనరుల శాఖ మంత్రి పురుషోత్తం రూపాల ఆదివారం చేగుంటకు రానున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా సాయిబాలాజీ గార్డెన్‌కు వస్తారని, ముదిరాజ్ మత్స్యకారుల సంఘాల సమస్యలను కేంద్ర మంత్రికి వివరించేందుకు నార్సింగి, చేగుంట, మాసాయిపేట మండలాల ముదిరాజ్ మత్స్యకారుల సంఘం నాయకులు తరలి రావాలని కోరారు. సమావేశంలో బీజేపీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచులు నాగభూషణం, రఘువీర్‌రావు, ముదిరాజ్, మత్స్యకారుల సంఘం నాయకులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఉచిత పశు వైద్య శిబిరం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి నవాబుపేట పంచాయతీ రాంలు తండాలో శుక్రవారం హెరిటేజ్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు ఇచ్చినట్టు ప్లాంట్ మేనేజర్ నాగాచారి అన్నారు. హెరిటేజ్ పాల కేంద్రంలో 3 నెలలపాటు రోజుకు 10 లీటర్ల పాలు పోస్తున్న రైతులకు పశువుల కొనుగోలు కోసం రుణాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతీ రైతుకు రెండు లక్షల ఉచిత జీవిత బీమా సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

◆ 23న రౌండ్ టేబుల్ సమావేశం

తూప్రాన్: ఈనెల 23న మెదక్‌లో ఎమ్మార్పీఎస్, రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ శుక్రవారం తెలిపారు. రాష్ట్రంలో అనాథలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అనాథలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి విస్మరిస్తుందని అన్నారు. సమావేశంలో చెట్లపల్లి యాదగిరి, సర్గల పర్శరాములు, శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

◆ కూరగాయ విత్తనాలు అందజేత



చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి మహిళా రైతులకు సెహగల్ ఫౌండేషన్ ప్రోగ్రాం టీంలీడర్ సంతోష్‌కుమార్ కూరగాయల విత్తనాలు అందజేసారు. అనంతరం కూరగాయ పంటలతో కలిగే లాభాలను వివరించారు. మహిళా రైతులు కూరగాయ పంటలను వేసి లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతో విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శరణ్, రైతులు పాల్గొన్నారు.



సునీతారెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

శివ్వంపేట(నర్సాపూర్) : మండల పరిధి సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆలయ నిర్వాహకులు శుక్రవారం పలువురు నేతలను కోరారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలను హైదరాబాద్‌లోని వారి నివాసాల్లో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ప్రతీ ఆదివారం మూడు నెలల పాటు జరిగే స్వామి వారి జాతరకు హాజరు కావాల్సిందిగా ఈఓ శశిధర్‌గుప్తా, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మ తదితరులు కలిసి విజ్ఞప్తి చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



చిన్నశంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ అధ్యక్షురాలు ఆవుల భాగ్యలక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలను మెడికల్ ఆఫీసర్ సాయి సింధును అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు పరీక్షలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమంలో నిమగ్నమైనప్పటికీ వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమె వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలి

మహిళా శక్తి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కవిత



బొడ్మట్‌పల్లిలో మాట్లాడుతున్న కవిత

టేక్మాల్(మెదక్): మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మహిళా శక్తి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని బోడ్మట్‌పల్లి ఉన్నత పాఠశాలలో మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీపడావో, బేటీ బచావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయమని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా కృషి చేస్తుందన్నారు. ధైర్యంతో ముందుకు వచ్చి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల సంరక్షణకు ప్రభుత్వం కేటాయించినా హెల్ప్‌లైన్ నంబర్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం పిచ్చయ్య, ఉపాధ్యాయులు రాజేశ్వర్, శివశంకర్, అర్చన, రాధిక, ఇందిర, రాణి, అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మీ, దీపిక, పాల్గొన్నారు.



కొచ్చెరువు కట్టను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, అధికారులు

కొచ్చెరువు మరమ్మతులకు నిధులు మంజూరు

రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): పట్టణంలోని కొచ్చెరువును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, అధికారులు పరిశీలించారు. చెరువు మరమ్మతుకు రూ. 30 లక్షల మిషన్ కాకతీయ నిధులు మంజూరయ్యాయి. త్వరలో చెరువు కట్ట మరమ్మతులు ప్రారంభిస్తామని చైర్మన్ వెల్లడించారు. తూము, కట్ట మరమ్మతులతోపాటు అలుగు, కట్టు కాలువ, పంటచేలకు నీటిని సరఫరా కాలువను మరమ్మతు చేపడుతామన్నారు. చెరువుకట్టకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించడంతోపాటు కట్టను వెడల్పు చేసి లైటింగ్ ఏర్పాటు చేస్తామని చైర్మన్ తెలిపారు. వారి వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్ మహారాజు, పోచమ్మల ఐలయ్య ఉన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేటకు చెందిన గుజ్జరి యాదగిరికి రూ.60 వేలు, అంబదాస్‌కు రూ.40 వేలు, నందయ్యగారి కౌసల్యకు రూ.16 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీ పంతులు, నాయకుడు పున్నయ్య, వార్డు సభ్యుడు రజినీకాంత్ తదితరులున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల



చిలప్‌చెడ్(నర్సాపూర్): శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల అన్నారు. శుక్రవారం చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శిబిరం కొనసాగించాలన్నారు. 18 ఏళ్ల నిండినవారి పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు, రాని వారి ఇంటింటికి వెళ్లి వారికి కంటివెలుగుపై అవగాహన కల్పించాన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వైద్యారోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం శివ్వంపేటలోని కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్‌కుమార్, వైద్యురాలు సాయిసౌమ్య, ఏపీఎం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, అంజరెడ్డి, పూల్‌సింగ్ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం రెండోరోజు పేటతో పాటు సంగారెడ్డిపేట గ్రామాల్లో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలోకంటి వైద్యురాలు, డాక్టర్ సారిక, డాక్టర్ శ్రీహర్ష, సిబ్బంది సంపూర్ణ, భూమయ్య, వెంకటేశం, సంతోష, స్వరూప, లలిత, నాగమణి, స్వప్న పాల్గొన్నారు.

రెండు రోజులు సెలవు

చిన్నశంకరంపేట(మెదక్): కంటి వెలుగు కార్యక్రమంలో శని, ఆదివారం కంటి పరీక్షలు నిర్వహించడంలేదని చిన్నశంకరంపేట మెడికల్ ఆఫీసర్ సాయి సింధు శుక్రవారం తెలిపారు. సోమవారం పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ విషయం గమనించాలని కోరారు. చిన్నశంకరంపేటతో పాటు సూరారం, భగిరథపల్లి గ్రామాలలో ఇప్పటి వరకు 800 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.

సేవలో రాజు

- అనాథ పిల్లలను దత్తత
- కష్టాల్లో ఉన్నవారికి ఆర్థిక సాయం



అనాథ పిల్లలను దత్తత తీసుకున్న రాజశేఖర్ (ఫైల్)

మెదక్‌జోన్: మెదక్ మండల పరిధిలోని ఖాజీపల్లికి తాళ్లపల్లి రాజశేఖర్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. తను పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలనే తపనతో నానమ్మ పేరిట 2013లో సుశీల చారిటబుల్ స్పిర్చువల్ సొసైటీని ఏర్పాటు చేశాడు. పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేయడం, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు చేయటం, వసతి గృహ విద్యార్థులకు దుస్తులు పంపిణీ, విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నాడు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం చేస్తూనే ఆలయాల నిర్మాణాల్లోనూ పాలుపంచుకుంటున్నాడు.

- ఇటీవల మెదక్ మండలం గుట్టకిందిపల్లి గ్రామానికి చెందిన ఎలిగంటి సిద్దిరాములు–మహేశ్వరి దంపతులిద్దరూ చనిపోయారు. వారికి ముగ్గురు సంతానం వారిలో ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. అనాథలైన విషయం తెలుసుకొని రాజశేఖర్ ఆ ముగ్గురినీ దత్తత తీసుకున్నాడు. వారి పేర్లపై కొంత డబ్బు ఫిక్స్ డిపాజిట్ చేశాడు. వారికి ప్రతి ఏటా కొంత నగదు అందిస్తూ, చదువుకు సాయం చేస్తున్నాడు.
- ఇటీవల పాపన్న పేట మండలం దుమ్లాతండాకు చెందిన గిరిజన విద్యార్థి ప్రవీణ్‌కు మెడిసిన్‌లో సీటు వచ్చింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని బుక్స్ కొనిచ్చాడు.
- ప్రతిఏటా వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులను దేశభక్తి పెంపొందించే విధంగా ప్రోత్సహిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నాడు. పలు క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నాడు.

అష్టభైరవ ఆలయ నిర్మాణదాత ..

రాజశేఖర్ స్వగ్రామమైన ఖాజీపల్లి శివారులో 2010లో సుమారు రూ. 30 లక్షలు వెచ్చించి కాలభైరవ స్వామి ఆలయాన్ని నిర్మించారు. ప్రతిఏటా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతాయి. త్వరలో అష్టభైరవ ఆలయం నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

- అష్టభైరవ ఆలయ పరిధిలోని చుట్టు పక్కల గల 108 దేవాలయాలను అను సంధానం చేసేందుకు కృషిచేసి
- అన్ని ఆలయాలను ఈ ట్రస్టు కిందకి తీసుకుంటు ప్రతి ఆలయాల్లో దూపదీప నైవేద్యం ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.
- గతేడాది మెదక్ పట్టణానికి వెజ్ నాన్‌వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరు కాగా , పట్టణంలోని జూనియర్ కళాశాల పక్కన నిర్మించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.
- నిర్మాణాలు మొదలు పెట్టారు. కళాశాల పక్కన వెజ్–నాన్‌వెజ్, చేపల మార్కెట్లను నిర్మిస్తే దుర్వాసనకు ఎలా చదువుకునేదని కళాశాల ప్రాంగణంలో నిర్మించ వద్దని పలు విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చి ఆందోళనలు చేశారు.
- ఈ విషయం తెలుసుకున్న హైకోర్టు అడ్వకేట్ తాళ్లపల్లి రాజశేఖర్ హైకోర్టులో పిటిషన్ వేసి కోర్టులో వాదించి కేసు గెలిచారు. దీంతో అక్కడ మార్కెట్ నిర్మించ వద్దని సంబంధి శాఖ అధికారులకు కోర్టు ఆదేశాలు జారిచేశారు.దీంతో విద్యార్థులందరు సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ ప్రముఖులు రాజశేఖర్‌ను ఇటీవల ఘనంగా సన్మానించారు.

మానవ సేవేమాధవ సేవ



తోటి మనిషి ఆపదలో మనకు తోచిన విధంగా సేవ చేస్తేఆ పరమాత్ముడికి చేసినట్లే. మా నన్నమ్మ పేరున ట్రస్టు ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు చేస్తున్నాను. ఇది నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది.

తాళ్లపల్లి రాజశేఖర్, హైకోర్టు న్యాయవాది